కొత్తగూడెం-కొండపల్లి రైల్వేలైన్ మంజూరు చేయాలి

మాట్లాడుతున్న పాండురంగాచార్యులు

చంద్రుగొండ, జనవరి 16: కొత్తగూడెం-కొండపల్లి(విజయవాడ) వరకు రైల్వేలైన్ మంజూరు చేయాలని కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండుగరంగాచార్యులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చంద్రుగొండ పంచాయతీ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాండుగరంగాచార్యులను అఖిలపక్షం నాయకులు సన్మానించారు. కొణకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, నల్లమోతు రఘు, తుమ్మలపల్లి సురేష్, ఎస్‌కె ఉమ్మర్, బోగి క్రిష్ణ, కుక్కడపు హరిబాబు పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వాలని రైతుల వినతి


వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 16: మండలంలోని మైలారం గ్రామ పంచాయతీ రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి అన్ని పథకాలు వర్తించేలాగా హక్కులు కల్పించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు దీటి లక్ష్మీపతి, ఆరం జనార్దన్, కోడి లింగయ్య, జలీల్ పాషా, భూక్యా రాంబాబు, లాలు, బద్యా, రెబ్బ శ్రీను, రాములు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ విలీన సభను జయప్రదం చేయండి

గుండాల సెంటర్లో వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుండాల, జనవరి 16: ఈ నెల 18న కొత్తగూడెంలో జరిగే ఐఎఫ్‌టీయు విలీన సభను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం గుండాల సెంటర్లో ఐఎఫ్‌టీయూ విలీన సభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. జనవరి 18న కొత్తగూడెంలో రెండు ఐఎఫ్‌టీయూల విలీన మవుతున్నాయన్నారు. కార్యక్రమంలో లాలు, ఉపేందర్, నర్సన్న, నాగేష్, కృష్ణ, విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు/ ఇల్లెందురూరల్, జనవరి 16 : ఐఎఫ్‌టీయూల విలీనసభను విజయవంతం చేయాలని ఇల్లెందులో ప్రచారం చేశారు. గురువారం ఇల్లెందు పట్టణంలో ఐఎఫ్‌టీయూ నాయకుల ఆధ్వర్యంలో కార్మికుల ఐక్యతకు మున్సిపల్ కార్మికుల మస్టర్ అడ్డా వద్ద, పాత బస్టాండ్ హమాలీ అడ్డా, జేకే కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కొక్కు సారంగపాణి, మోహన్‌రావు, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కొప్పుల శ్రీనివాస్, ఆదెర్ల అంజయ్య పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా ఉండాలి

బూర్గంపహాడ్ : సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో దామోదరరావు

అశ్వారావుపేట : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే 'జారే'

బూర్గంపహాడ్, జనవరి 16: ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాల అమలు ఫీల్డ్ వెరిఫికేషన్‌ను భద్రాచలం ఆర్డీవో దామోదరరావు, జడ్పీ సీఈవో నాగలక్ష్మితో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌తో పాటు లక్ష్మీపురం, ఉప్పుసాక, రామాపురం, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాల్లో పర్యటించి సర్వే ఉద్యోగులు, సిబ్బందిని సమగ్రంగా సర్వే చేపట్టాలని, అర్హులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఏవో శంకర్, డీటీ రాంనరేష్, ఆర్ఐ నర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్ పాల్గొన్నారు.

చండ్రుగొండ, జనవరి 16 : ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టనున్న నాలుగు కొత్త పథకాలపై క్షేత్రస్థాయిలో సర్వేను అధికారులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఎంపీడీవో అశోక్ సూచించారు. గురువారం స్థానిక రైతువేదికలో నాలుగు కొత్త పథకాల సర్వే, గ్రామసభల నిర్వహణపై అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. తహసీల్దార్ సంధ్యరాణి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, ఏవో వినయ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, జనవరి 16 : నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, స్థలాలు, తదితర వాటిపై ఆర్‌డీవో మధు మండలంలో ముమ్మరంగా సర్వే చేపట్టారు. గురువారం ఇంటింటికీ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్, జనవరి 16 : ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారుల విచారణ చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. మండలంలోని నాగారంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల సర్వేను ఆయన స్వయంగా పరిశీలించారు. వివరాల నమోదులో ఎటువంటి సందేహాలున్నా వాటిని స్థానికుల సమక్షంలో నిర్ధారణ చేసుకోవాలని, పూర్తిస్థాయిలో నమ్మకం కలిగిన తర్వాతే యాప్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, పంచాయతీ కార్యదర్శి దుర్గారావు పాల్గొన్నారు.

ఇల్లెందు, జనవరి 16 : ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో రేషన్‌కార్డుల కోసం చేస్తున్న సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల గుర్తింపు కోసం సర్వే ప్రక్రియ జరుగుతున్నదని, కుటుంబ సభ్యుల వివరాలు తెలిపి సహకరించాలని అన్నారు.

అన్నపురెడ్డిపల్లి, జనవరి 16 : ప్రభుత్వ పథకాల అమలు కోసం చేస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో మహాలక్ష్మి అన్నారు. గురువారం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల అమలు సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, ఉపాధిహామీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ వరకు లబ్ధిదారులను గుర్తించి 21, 22, 23వ తేదీల్లో గ్రామసభలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఏవో అనూష, ఎంపీవో షబ్నా, ఏపీవో ప్రమీల, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట (ములకలపల్లి), జనవరి 16 : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు సర్వే సిబ్బందికీ ఉందన్నారు. ములకలపల్లి మండలం చండ్రుకుంట గ్రామంలో గురువారం ఆయన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను తనిఖీ చేశారు. సర్వే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

దుమ్ముగూడెం, జనవరి 16: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న పథకాల అమలుపై గురువారం ప్రారంభమైన సర్వేను సర్వే సిబ్బంది, అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ మామిడి అశోక్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని బండారుగూడెంలో ఫీల్డ్ వెరిఫికేషన్‌ను ఆయన పరిశీలించి సర్వే అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్, ఏఈవో వేణి, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళకు శస్త్రచికిత్స

ఐదు కిలోల కణితి తొలగించిన వైద్యులు

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు మహిళకు శస్త్రచికిత్స చేసి 5కిలోల పెద్ద కణితిని గురువారం తొలగించారు. అల్ట్రాసౌండ్ స్కాన్ ద్వారా మహిళ కడుపులో ఉన్న పెద్ద కణితిని వైద్యులు గుర్తించారు. కొత్తగూడేనికి చెందిన కృష్ణవేణికి తరచూ కడుపు నొప్పి రావడంతో ఆర్ఎంపీ దగ్గర చూపించుకుంటున్నారు. నొప్పి వచ్చిన ప్రతి సారి ఆర్ఎంపీ దగ్గరకు వెళ్లి చూపుతున్న మందులు తీసుకుంటున్నా కానీ ఏం ప్రయోజనం లేదు. దీంతో కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రికి వచ్చారు. వైద్యులు స్కాన్ చేయగా కణితి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సర్జరీ చేయాల్సిందిగా మహిళకు వివరించారు. దీంతో గురువారం ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు కణితిని విజయవంతంగా తొలగించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ సర్జన్ డాక్టర్ నవ్యదీప్ నేతృత్వంలో ఎనస్తీషియా వైద్యులు డాక్టర్ ప్రవీణ్, నర్సింగ్ ఆఫీసర్ వేద, రత్న, ఓటీ స్టాఫ్ హైమా, ఆది, కోటి, అనిల్ సహకరించారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

దుమ్ముగూడెం : షీల్డ్ అందిస్తున్న నిర్వాహకులు

బూర్గంపహాడ్ : విజేతలకు షీల్డ్ అందిస్తున్న టోర్నీ నిర్వాహకులు

దుమ్ముగూడెం, జనవరి 16: మండల పరిధిలోని సింగవరం గ్రామంలో సంక్రాంతి పర్వదినం నేపథ్యంలో 15న నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో సింగవరం టీం విజేతగా నిలవడంతో నిర్వాహకులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కల్లూరి వెంకటేశ్వర్లు ప్రథమ బహుమతి రూ.3వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన సింగవరం ఏ జట్టుకు రూ.2వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఏటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు మాట్లాడుతూ.. ఏజెన్సీలో యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కల్లూరి బొర్రయ్య, భద్రయ్య, శివకిశోర్, ఉమాకిశోర్, వర్సా వెంకటేష్, నూపా చిట్టిబాబు, పాయం గుట్టయ్య, ముర్రం రాజశేఖర్, పాయం గంగరాజు, ఉయికా రాంబాబు, విజయ, సోయం దేశిక్ పాల్గొన్నారు.

రసవత్తరంగా యూసఫ్ కప్ క్రికెట్ టోర్నీ

బూర్గంపహాడ్, జనవరి 16: మిత్రుని జ్ఞాపకార్థం 17 ఏళ్లుగా మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న యూసఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ రసవత్తరంగా సాగుతోంది. గురువారం క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించగా రెండు జట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయని తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు నిర్వాహకులు సోహెల్‌పాషా, బొల్లు రవి, భజన సతీష్, గోనెల నాని, అబ్దుల్ సలీం షీల్డ్‌లు అందజేశారు.

క్రికెట్ కప్ విజేతగా తారాచంద్-11

టేకులపల్లి, జనవరి 16 : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న కల్లు క్రికెట్ కప్ విజేతగా తారాచంద్-11 జట్టు నిలిచింది. గురువారం టేకులపల్లి మండలం కొత్తతండా(జి) గ్రామపంచాయతీ పరిధి మంగ్యాతండాలో కల్లు క్రికెట్ కప్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. టేకులపల్లి టైగర్స్, మంగ్యతండా తారాచంద్-11 జట్ల మధ్య జరిగిన ఫైనల్‌లో తారాచంద్-11 జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు ట్రోఫి, నగదును కోరం సురేందర్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధనలక్ష్మి, తారాచంద్, మాలోత్ పూల్‌సింగ్, హతీరాం, బానోత్ రవి, సర్దార్ పాల్గొన్నారు.

పండిట్, పీఈటీలను అప్‌గ్రేడ్ చేయాలి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పాల్వంచ, జనవరి 16 : రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల మాదిరిగా గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న పండిట్, పీఈటీ పోస్టులన్నింటిని అప్‌గ్రేడ్ చేయాలని పాల్వంచలోని కొమరంభీమ్ భవన్‌లో జరిగిన తెలంగాణ ప్రొగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిలాల్‌నాయక్, రాజు, ఉపాధ్యాయదర్శిని సంపాదకవర్గ సభ్యులు రామాచారి ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బి.రమేష్, కృష్ణబాబు, కిషన్, ప్రసాదరావు, వెంకట్రామ్, సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

ఇల్లెందు రూరల్, జనవరి 16 : ఇల్లెందు ఏరియా జేకే 5 ఓపెన్‌కాస్టు విస్తరణలో భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని 21 ఫిట్ ఏరియా అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి విన్నవించారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన్ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ జేకే 5 ఓసీ విస్తరణలో విజయలక్ష్మీనగర్, తిలక్‌నగర్ పంచాయతీల్లో ఇండ్లు, స్థలాలు, వ్యవసాయ భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూనిర్వాసిత చట్టం 2013 ప్రకారం పరిహారం చెల్లించాలన్నారు. ఓసీ ప్రభావిత ప్రాంతంలో సీఎస్ఆర్ నిధులు వెచ్చించి అభివృద్ధిపర్చాలన్నారు. ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, 21 ఫిట్ క్వార్టర్స్‌లో నివసిస్తున్న వారికి సొంతస్థలాలు, ఇళ్లు ఉన్నవారికి పట్టాలివ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. తాగునీరు, పారిశుధ్యం సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సారయ్య, అబ్దుల్‌నభి, పూనెం సురేందర్, మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్, సూరపాక సత్యనారాయణ, ఎట్టి హరికృష్ణ, ధనసరి రాజు, క్లింట్‌రోచ్, గూళ్ల మొగిలి, సదరం మహేష్, లాలు, గూళ్ళ సదయ్య, సుందర్ ఉన్నారు.

ముగ్గురు బాలకార్మికుల గుర్తింపు

పాల్వంచ, జనవరి 16 : మార్బుల్ వర్క్‌లో పనిచేస్తున్న ముగ్గురు బాలురను ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా పోలీసులు గుర్తించారు. గురువారం న్యూ స్పైసీ రెస్టాంగ్ బిల్డింగ్‌లో మార్బుల్ వర్స్క్ నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు బాలురను గుర్తించి వారితో పనులు చేయిస్తున్న వారిపై కేసు నమోదు చేశారు.

తప్పిన పెనుప్రమాదం

స్తంభం వద్ద నిలిచిన లారీ

పాల్వంచ రూరల్, జనవరి 16 : లారీడ్రైవర్ ఇంజిన్ స్టార్ట్ చేసి కిందికి దిగడంతో లారీ నెమ్మదిగా కదులుకుంటూ వెళ్లి విద్యుత్‌స్తంభాల దగ్గరలో నిలిచిపోయింది. దీంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. వివరాల్లోకెళ్తే.. జగ్గయ్యపేట నుంచి సిమెంటు లోడుతో బయలుదేరిన లారీ బుధవారం రాత్రి పాల్వంచ మండలంలోని సీతానగరం వద్దకు చేరుకుంది. మంచు, చలి ఎక్కువగా ఉండడంతో డ్రైవర్ చందన్ లారీని జాతీయ రహదారి పక్కన ఆపి విశ్రాంతి తీసుకున్నాడు. గురువారం పొద్దునే ఇంజిన్ వేడెక్కాలని లారీని స్టార్ట్ చేశాడు. కొద్దిసేపు స్టార్టింగ్‌లో ఉండాలని భావించి కిందకు దిగి వాహనాల వైపు చూస్తున్నాడు. ఈ లోపులో లారీ కదలి ఫుట్‌పాత్‌పై నుంచి ముందుకు వెళ్లి డ్రైన్ ఉండడంతో ముందు టైర్లు డ్రైన్ వైపు దిగి నిలిచిపోయింది. లారీ ఎదురుగా అడుగు దూరంలో 11 కేవీ విద్యుత్‌లైన్ గల స్తంభం మూడు సపోర్టింగ్ స్తంభాలతో ఉంది. ఒకవేళ లారీ ఆ స్తంభాన్ని ఢీకొని ఉంటే పెనుప్రమాదం జరిగి ఉండేది.

పనికి సమాన వేతనం అమలుచేయాలి

ఇల్లెందు, జనవరి 16 : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టీయూసీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలి అన్నారు. గురువారం తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లెందులో సమావేశం జరిగింది. ఈ నెల 19వ తేదీన మహబూబాబాద్‌లో జరిగే మున్సిపల్ కార్మికుల రాష్ట్ర రెండో మహాసభను విజయవంతం చేయాలని, సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జలంధర్ రెడ్డి, వెంకన్న, ఉమ, సంధ్య, వరలక్ష్మి, నాగమణి, కుమార్ పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, జనవరి 16: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

రామాలయంలో భక్తుల సందడి

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో మూడు రోజులుగా భక్తుల రద్దీ నెలకొన్నది. సెలవు దినాలు కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాన్ని దర్శించి స్వామివారికి పూజలు చేశారు.

స్వామివారి వస్త్రాలకు డిజిటలైజేషన్

డిజిటలైజేషన్ చేస్తున్న ఆలయ సిబ్బంది

భద్రాచలం, జనవరి 16: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి వస్త్రాలు గతంలో మాన్యువల్‌గా విక్రయించేవారని, ప్రస్తుతం వాటిని డిజిటలైజేషన్ చేసిన అనంతరం కౌంటర్లలో విక్రయించడం జరుగుతుందని ఆలయ ఈవో రమాదేవి గురువారం తెలిపారు. ఈ మేరకు ఆలయ సిబ్బంది వస్త్రాలకు సంబంధించిన వివరాలను కంప్యూటరైజేషన్ చేసే పనిలో నిమగ్నమైనట్లు ఆమె తెలిపారు.

23న ఎయిర్‌పోర్ట్ స్థల పరిశీలన

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : ఈ నెల 20వ తేదీన ఎయిర్‌పోర్టు స్థల పరిశీలన కోసం రావాల్సిన కేంద్ర బృందం 23వ తేదీన పర్యటిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్ర పౌర విమానయానశాఖా మంత్రి రామ్మోహన్‌నాయుడుతో బుధవారం ఆయన ఫోన్‌లో కేంద్ర బృంద పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ నెల 23వ తేదీన జిల్లాకు బృందాన్ని పంపించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ బృందం పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లో పర్యటిస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

ఇల్లెందు రూరల్, జనవరి 16 : యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని రాఘుబోయినగూడెం పంచాయతీలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత అన్నిరంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సురేందర్, రాము, సాంబమూర్తి, శ్రీనివాస్, రామారావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రైతుల వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న రైతులు

ఇల్లెందు రూరల్, జనవరి 16 : వ్యవసాయ బోర్లకు కరెంటు లైన్‌ను మంజూరు చేయించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యను రైతులు కలిసి విన్నవించారు. గురువారం మండల పరిధిలోని మొండితోగు గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. 35 సంవ్సరాలుగా పోడు భూములు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ప్రస్తుతం నీటి సౌకర్యం లేక పంటలు పండించలేకపోతున్నామన్నారు. సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వ్యవసాయ బోర్లకు కరెంటు లైన్ కోసం ఫారెస్టు శాఖ వారి నుంచి అనుమతులు ఇప్పించే విధంగా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో రైతులు లక్ష్మయ్య, సుధాకర్, చిరంజీవి, కృష్ణ, రాంబాబు, రవి, సంపత్, భద్రయ్య, రాజేష్ పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శిబిరాన్ని విజయవంతం చేయండి

భద్రాచలం, జనవరి 16: భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో వరంగల్ శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులతో శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తారని, ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు బండు వెంకటేశ్వరరావు కోరారు. గురువారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్‌వీ ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

ఆళ్ళపల్లి, జనవరి 16: ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ సంఘం మండల అధ్యక్షుడు పాయం రమేష్ అన్నారు. గురువారం ఆదివాసీ ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 20వ ఐటీడీఏ ఎదుట జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వినోద్, వెంకటేశ్వర్లు, సుధాకర్, రామయ్య, అగ్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనాన్ని నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

రామవరం, జనవరి 16 : ధన్బాద్ పంచాయతీలో పల్లె ప్రకృతివనాన్ని నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. గురువారం జిల్లా అటవీ అధికారిని కలిసి వినతిపత్రం అందించారు. సుమారు 5వేల మొక్కలతో రూ.10 లక్షలు ఖర్చు పెట్టి పల్లె ప్రకృతి వనాన్ని నిర్మిస్తే ఎటువంటి అనుమతులు లేకుండా ఐదు వేల మొక్కలను నరికివేయడం దారుణమన్నారు. నేరం చేసిన సింగరేణి అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీకాంత్, ఆనందరావు, వేణు, మూర్తి పాల్గొన్నారు.

పకడ్బందీగా సాగుభూముల సర్వే

సర్వే చేస్తున్న రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు

అశ్వారావుపేట, జనవరి 16 : మండలంలో సాగుభూముల సర్వే పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ పి.కృష్ణప్రసాద్, ఏవో శివరాం ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించిన తర్వాతనే నమోదు చేయాలని సూచించారు. మండలంలోని అచ్యుతాపురం, ఆసుపాక గ్రామాల్లో గురువారం ప్రారంభమైన సాగు భూముల సర్వేను వారు పరిశీలించారు. సర్వేలో గిర్దావర్లు టి.కృష్ణ, పద్మావతి, ఏఈవోలు సతీష్, రవీందర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సభను జయప్రదం చేయండి

డప్పు చప్పుళ్లతో ప్రచారం చేస్తున్న నాయకులు

మణుగూరు టౌన్, జనవరి 16: ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధన కోసం లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలతో వచ్చేనెల 7వ తేదీన జరిగే ఎస్సీ వర్గీకరణ సభను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం, మణుగూరు, పినపాక పట్టణాల్లో ఎంఆర్‌పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లు చేస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బోయిల్ల వెంకటేశ్వర్లు, వల్లెపోగు వెంకటేశ్వర్లు, కొంకటి రాజలింగం, బోయిళ్ల నరసింహారావు, చెక్కా రమేష్, సుంకరపల్లి నాగరాజు, మోదుగు వెంకటేశ్వర్లు, కొమ్ము హుస్సేన్ పాల్గొన్నారు.

**PU